**శేఖర్ తన భార్య రాణిని చాల అపురూపంగా చూసుకుంటాడు.**

**రాణి తన భర్తతోపాటు లోకం ాడా తనని అపురూపంగా చూసుకోవాలని ఆశిస్తుంది. అందుకోసం తను ఏ ధంగా ఉండాలో ఆ విధంగా ఉండడానికే తన జీవితసర్వస్వం ధారపోస్తుంద తన మనసుని ఆనందంగానూ, శరీరాన్ని సుఖం గానూ ఉంచుకోవడానికి ఎక్కువ లాన్ని కేటాయిస్తుంది.**

# నిర్ణయం

కథ

సామాన్య కుటుంబంలోంచి వచ్చిన శేఖ న జీవితాన్ని నందనవనం చేసుకోవాలన్నది చిరకాల ంఛ.

మంచి ఉద్యోగం, అందమైన భార్య, ప ప్పటగా ముద్దొచ్చే మూడేళ్ళ కూతురు. ఇదీ అతని జీ ం.

జీవితం దర్జాగా, రిచ్‌గా సాగిపోవాలన్న ్వేశ్యంతో అదనంగా వహించవలసిన బరువు బాధ్యత వెనక్కి నెట్టి తన భవిష్యత్ ప్రణాళికను తయారు చే కుంటున్నాడు. దానికి రాణి కూడా ఆమోదం తెలిపిం న డానికి నిదర్శనమే అతని నిర్ణయం.

ఒకరి కష్టాలకు మరొకరిని బాధ్యుల చేయడం అతనికి నచ్చని పని. ఎవరి సుఖ వారివి. ఎవరి కష్టాలు వారివి.

★★★

అయిదు నిముషాలు నిశ్శబ్దం, ఆలోచన రువాత ఒక నిట్టూర్పు విడిచి,

“పోనీ కొన్నాళ్ళు చూడకూడదు?” న్నాడు మూర్తి మిత్రునివైపు చూస్తూ.

“నథింగ్ డూయింగ్. కన్‌ఫర్మ్‌డ్. ఇక దా పరించి ఆలోచించవద్దు” తెగేసి చెప్పాడు శేఖర్.

“బాగుంది. చాలా బాగుంది. నీ సమ ను నా మైండ్‌కి ఇంజెక్ట్‌చేసి ఖచ్చితమైన డెసిషన్‌కు న్నున్న కాసేపు గందరగోళం చేశావు” నిష్ఠూరంగా మ ్డాడు మూర్తి.

“మూర్తీ ఇక ఆపు. ఏదో నీది మంచి మ , అదే మంచి నోరని ఇంకెవరి ఎదుటా తెరవవనీ చెప ు. వదిలెయ్. బుజ్జీ వదిలెయ్” అని సీరియస్‌నెస్ పారిపేసి మూర్తి గెడ్డం పట్టుకున్నాడు శేఖర్.

మూడ్ మారింది.

కాసేపు మూర్తి, శేఖర్ పిచ్చాపాటీ కబుర్ల జోక్స్ వేసుకుంటూ ఎంజాయ్ చేసారు.

★★★

“చూసావా! నీ కొడుకేం చేసాడో?” సవిసా ఇంట్లోకి వచ్చి భార్యమీద విరుచుకుపడ్డారు రంధామయ్యగారు.

మాట్లాడాలో, మాట్లాడకూడదో తెలియ పరిస్థితి కాంతమ్మగారిది.

“తల్లిదండ్రులున్నారు, అక్కబావలున్నారు. పెద్దలున్నారు. వారితో ఆలోచించి సరైన మార్గంలో వెళదాం అన్న ఆలోచన వుందా అసలు?”

చికాకు కొద్దిగా తగ్గిందనిపించింది కాంతమ్మగారికి. ఆవిడ మాట్లాడాలంటే ఇంకా తగ్గాలని ఆగింది.

ఆయన బిపి సంగతి ఆవిడకు తెలుసు. ఆయన కస్సుబుస్సుమన్నప్పుడు ఎలా ప్రవర్తించాలో గత కొన్నేళ్ళుగా జాగ్రత్త పడుతోంది. నిదానంగల మనిషి కాంతమ్మగారు.

చిర్రుబుర్రులాడే మనస్తత్వం పరంధామయ్యగారిది.

“అదికాదే. మనం కూడా వాడి సమస్యను అర్థం చేసుకుంటున్నామకదా. వాడి సుఖం కంటే మనకేం కావాలి? కానీ వాడు చేసిన పని మాత్రం మనం సమర్థించలేము” ఆలోచనలో పడ్డట్లు ఉంది ఆయన ధోరణి.

ఇప్పుడు కాంతమ్మగారికి మాట్లాడే అవకాశం చిక్కింది.

ఆయన్ను పూర్తిగా అర్థం చేసుకున్న వ్యక్తి ఆమె. అలా అని ఆయన ఆవేశానికి, నిరంకుశత్వానికి బలైపోయిన ఆడది అనుకుంటే పొరబాటే!

చివరికి నెమ్మదిగా ఆవిడ ధోరణికి ఆవిడ మాటలకి కన్విన్స్ చేసి ఆయన్ను అదుపులో పెట్టగల ఇల్లాలు.

“ఎందుకు అలా బాధపడిపోతారు? అసలు ఏం జరిగింది? వాళ్లెలా ఉన్నారు? ఎక్కడో దూరంగా వాళ్ల తిప్పలు ఏవో వాళ్ళు పడుతున్నారు. మనమేమన్నా వాళ్ళ దగ్గర ఉండి వాళ్లను అదుపులో పెట్టుకునే పరిస్థితులా ఇవి? అనవసరంగా ఆందోళన పడతారు?” సాత్వికంగా అన్నారు కాంతమ్మగారు.

“మనబ్బాయి పని చేస్తున్న ఆఫీసులో టైపిస్టు ఒకాయన ఈ ఊరాయనే బజారులో కనిపించాడు. మాటల మధ్యలో మీవాడు ఇక పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాడు. ఒక్క నలుసు తరువాత మరో నలుసును చూడకుండా కంగారుపడ్డాడు. మీతోనయినా సంప్రదించాడా? అని చీవాట్లు పెట్టాడు” బాధగా చెప్పారు పరంధామయ్యగారు.

కాసేపు ఏమీ మాట్లాడలేకపోయారు కాంతమ్మగారు. ఆయన్ను తను ఓదార్చుతుంది. తనను ఎవరు ఓదార్చుతారు?

నిబ్బరంగా, గుండె దిటవు చేసుకుని సమస్య చేయి దాటిపోయిందని తెల్సుకుని సమర్థించుకోవడానికి, ఆయన్ను శాంతపరచడానికి పూనుకుంది.

“వాళ్ళ సమస్యలేవో వాళ్లకుంటాయి. వాడు ఆలోచన లేకుండా ఆ పని చేశాడంటే నమ్మబుద్ధి కావడం లేదు. కోడలి ఆరోగ్యరీత్యా ఆ పని చేసుంటాడని అనుకుంటున్నారు. ఇంక ఇప్పుడు అనుకుని లాభం లేదు. మీరూ ఉత్తరం వ్రాయద్దు. మనతో కూడా ఆలోచించకుండా ఈ పని చేసాడంటే మనం బాధపడతామనే వాడి ఉద్దేశ్యం. కాబట్టి వాడు ఏం చేసాడో తెలియనట్టే ఉందాము” ప్రశాంతంగా అన్నారు కాంతమ్మగారు.

“ఒక్కగానొక్క కొడుకు. వాడికి ఒక్క కూతురు. కనీసం కొడుకైనా పుడతాడన్న ఆశ, ఆలోచన లేకుండా చేసుకున్నాడు. వంశం, ఇంటిపేరు, పున్నామనరకం, ఇటువంటి ఆలోచన్లే ఉన్నట్లులేదు. బొత్తిగా బాధ్యత, బరువు అంటే ఇంత భయపడతాడనుకోలేదు. సరే! వాడి సుఖం, వాడి సంతోషం. మనం చేసేది, చేయగలిగేది ఏమీలేదు” నైరాశ్యంతో నిట్టూర్చారు.

“సరేలెండి. జరిగిందేదో జరిగిపోయింది. కృష్ణా రామా అనుకుంటూ కాలక్షేపం చేసేద్దాం. బాధపడకండి. బెంగపడితే మంచి జరిగేది ఏమీలేదు” నిస్సారంగా సముదాయించారు కాంతమ్మగారు.

ఎవ్వరూ ఏమీ అనడానికి, అనుకోవడానికి లేదు. ఇది భార్యాభర్తల సమస్య. వారి ఆలోచన, వారి నిర్ణయం.

★★★

విషయం తెలిసినప్పటి నుండి జానకమ్మగారు కూతురు మీద కారాలు, మిరియాలు నూరుతున్నారు.

భార్యను ఏ విధంగా అనునయించాలో తెలియక, ఆవిడకు దూరంగా దొరకకుండా పని వత్తిడని మరీ వత్తిడిగా చేసుకుని వచ్చే క్లయింట్లతో ఆదివారం పూట కాలక్షేపం చేస్తున్నారు లాయరు గోవిందరావుగారు.

చివరికి ఇంక తప్పదు అని ఓ నిర్ణయానికి వచ్చారు.

అసలే ఆకలి టైము. అదే సెలవురోజు కాకపోతే ఈపాటికి కోర్టుకు వెళ్ళిపోయేవారే.

కానీ ఒక్కగానొక్క కూతురు విషయం ఈ రోజే తెలియడంతో జానకమ్మగారికి ఆదివారం పూట దొరికిపోయారు.

“ఆదివారం పూట కూడా క్లయింట్లతో కాలక్షేపమేనా? కూతురు ఎలా వుంది? దాని సంసారం ఎలా

**“పిచ్చిదానా! మంచి పనే ం చేస్తా? అసలే జనాభా పెరిగి, నానా సమస్యలు వస్తుంటే అల్లుడు చే న పని మెచ్చుకోతగ్గదే. ఇంకా పాతకాలం ఆలోచనలు, పాతకాలం చా స్త్రాలు. జీవితాన్ని హాయిగా వుంచుకోవాలి. బాధ్యతలు, బరువులు ఎం కోయ్” అన్నారు గోవిందరావుగారు.**

వుంది? పెళ్ళాం ఏం చేస్తోంది? ఏమీ అక్కర్లేదా? మీ కేసులు, మీ క్లయింట్లు, మీ గొప్ప, మీ సుఖం. ఇంతే!'' అని కక్కేసింది ఆవిడ ఉడుకుమోత్తనమంతా.

''ఏమైంది? ఎందుకు అలా అయిపోతావు? టెన్షన్ పడకు. హాయిగా కూతురు పెళ్ళి చేశాము. దాని బ్రతుకు అది బ్రతుకుతోంది. ఎందుకు తాపత్రయం పడతావు? ఊరుకో?'' అని ఒక్క కసురు కసిరారు.

అప్పటికి గొణుగుడు ప్రారంభమయింది.

గోవిందరావుగారు కసురయితే కసిరారుగానీ భార్య బాధ పడుతోందని గ్రహించి ఒక్కక్షణం ఆలోచించి-

''పిచ్చిదానా! మంచి పనేగా చేస్తే? అసలే జనాభా పెరిగి, నానా సమస్యలు వస్తుంటే అల్లుడు చేసిన పని మెచ్చుకోతగ్గదే. ఇంకా పాత కాలం ఆలోచనలు, పాతకాలం చాదస్తాలు. జీవితాన్ని హాయిగా వుంచుకోవాలి. బాధ్యతలు, బరువులు ఎందుకోయ్'' అన్నారు గోవిందరావుగారు.

ఒళ్ళు మండిపోతోంది జానకమ్మగారికి.

అసలే చికాకుగా ఉన్దేమో లాయరుగారి మాటలకు మరింత ఉగ్రురాలైంది. కానీ తమాయించుకొంది.

ఎంతటి సమస్యనయినా సులువుగా తీసుకునే మనస్తత్వం ఆయనది. ప్రతి విషయాన్ని సమస్యగా తీసుకుని గింజుకుపోయే మనస్తత్వం ఆవిడది.

''అది కాదండీ. మనకూ ఒక్కతే కూతురు. వాళ్ళకూ ఒక్కడే కొడుకు. ఏమంత లోటు? సుఖం, సుఖం అంటారు. పిల్లలెక్కువయితే సుఖం పోతుంద ఎంత ఇరుకు ఆలోచన అది. తోడు ఉండద్దా? ఇం దే దేశ జనాభా భూమికి భారం అవుతుందా? భవిష త్తులో ఆ పసిపిల్లకు కష్టం, నష్టం చెప్పుకోవడానికి చెల్లో, మ్ముడో వుంటే ఒంటరితనం అనిపించదుకదా! ప్చ్! బొత్తిగా ఆలోచన లేకుండా చేసారు'' కుమ్మరి పురు దొలిచినట్లు ఇదే మాట ఆవిడ మస్తిష్కాన్ని దొలిచేస్తో .

ఎలా చెప్పాలో, ఎలా చెబితే ఈ టైపు ఆలో నలున్న మనుషులలో మార్పు వస్తుందో తెలియడంలే లాయరుగారికి.

కనీసం ఈ తరం వాళ్ళకైనా భగవంతుడు లోచనా శక్తినిచ్చాడని అనుకోకుండా ఉండలేకపోయారు గోవిందరావుగారు.

ఎవరికివారు వారి గురించే ఆలోచించుకుంటూ మరొక్కరేకదాని అనుకుంటే, దేశమా? నీవెక్కడికెడతావు? ఏమైపోతావు?

పెరిగే జనాభాని అదుపులో పెట్టలేక పరిపాలన అసాధ్యమైపోతుంటే పాలకుల నైరాశ్యం అవినీతికి దారి తీసి ఎవరికే న్యాయం చేయలేక ఎవరికి వారే యమునా తీరే అనుకుంటే స్వార్థపరులు మరోరకంగా దేశంనిండా నిండిపోతారు.

శేఖర్, రాణి చేసిన పని స్వార్థం కోసం, సుఖం కోసం కావచ్చు.

కానీ అందులోనే ఈతరానికి చెప్పే మరో సందేశం ఒక్క గోవిందరావులాంటి వారికే కనిపించింది.

'నన్ ఆర్ వన్' అన్నదాంట్లో అర్థం సూక్ష్మంగా గ్రహించాడని అనిపించింది. గుట్టుగా హృదయంలో వారిని అభినందించకుండా ఉండలేకపోయారు గోవిందరావుగారు.

☆



**తేజరా**